
మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
ఆదివారం
SUNDAY 1.2.2026 | హైదరాబాద్ | HYDERABAD | AFTERNOON EDITION


జై కేసీఆర్..జైజై కేసీఆర్


జన నేతకు జేజేలు


బీఆర్ఎస్ అధినేతకు దట్టీకట్టి..

గులాబీ గర్జన

ఎర్రవల్లి నుంచి భారీ కాన్వాయ్‌తో నందినగర్‌కు బయలుదేరిన కేసీఆర్



- ఎర్రవల్లి నివాసం, గౌరారం వద్ద కేసీఆర్‌కు దిష్టితీసిన గ్రామస్తులు
- రాజీవ్ రహదారి వెంట కేసీఆర్‌కు అడుగడుగునా జననీరాజనం
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలిన గులాబీబాస్
- జై కేసీఆర్..జై తెలంగాణ అంటూ నినాదాలు
- మద్దతు తెలిపిన సబ్బండవర్గాలు

సిద్దిపేట, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సిట్ విచారణకు హాజరు అయ్యేందుకు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు భారీ కాన్వాయ్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి బయలుదేరారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయక్షేత్రానికి తరలివచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జై కేసీఆర్.. తెలంగాణ నినాదాలు మిన్నంటాయి. పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ కేసీఆర్ చేతికి దట్టీ కట్టారు. దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్తులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీపూలు చల్లి స్వాగతం పలికారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ కేసీఆర్ కాన్వాయ్ ముందుకు కదిలింది. కేసీఆర్ కాన్వాయ్ వెంట బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పాములపర్తి, గౌరారం, ములుగు, వంటిమామిడి మీదుగా కేసీఆర్ కాన్వాయ్ రాజీవ్ రహదారి వెంట బయలుదేరగా, గ్రామగ్రామానా ప్రజలు పూల వర్షం కురిపించారు. రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున సబ్బండ వర్గాల ప్రజలు వేచి ఉండి కేసీఆర్‌కు మద్దతు తెలియజేశారు. గౌరారం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీ పూలుచల్లి స్వాగతం పలికారు. కేసీఆర్ కాన్వాయ్ వెళ్లిన తర్వాత గౌరారం, ములుగు, వంటిమామిడి వద్ద రాజీవ్ రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.


అడుగడుగునా నీరాజనం


అదిగో కేసీఆర్ సార్ వస్తుండు..


జనం గుండెల నిండా..


మీ వెంటే మేమున్నాం..


ఆగ్రహ జ్వాలలు


ఉప్పొంగిన అభిమానం..


నియంతృత్వంపై బిగిసిన పిడికిళ్లు

నమస్తే తెలంగాణ
సిద్దిపేట
I హైదరాబాద్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026 SIDDIPET


గజ్వేల్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాదాసు శ్రీనివాస్, రాధాకృష్ణ శర్మ, నాయకులు


చేర్యాలలో జాతీయ రహదారిపై నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


సిద్దిపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

గజ్వేల్ మండలం వంటిమామిడి వద్ద రాజీవ్ రహదారిపై భారీగా బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు


గర్జించిన పోరుగడ్డ

మిరుదొడ్డి మండలం అల్వాలలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నంగునూరు మండలం పాలమాకులలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

సిద్దిపేటలో మిన్నంటిన బీఆర్ఎస్ నిరసనలు

- ఊరూరా సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం
- మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో భారీ బైక్‌ర్యాలీలు
- రహదారులపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన నేతలు
- సీఎం రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- పలుచోట్ల పోలీసుల అత్యుత్సాహం
- ఆందోళనలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు బలవంతంగా ఠాణాకు తరలింపు
- ప్రభుత్వ దమనకాండను ఖండించిన సబ్బండవర్గాలు

ఫోన్‌ట్యాపింగ్ విచారణ పేరిట తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు గురిచేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. ఊరూరా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. నల్లజెండాలతో నిరసన తెలిపారు. రోడ్లపై బైఠాయించారు. బైక్‌ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినదించారు. ప్రభుత్వ దమనకాండను ఖండించారు.శాంతియుత మార్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల పోలీసులు అత్యుత్సాహం చూపి బీఆర్ఎస్ ఆందోళనలను అడ్డుకోవడానికి యత్నించారు. బీఆర్ఎస్ ఆందోళనలను పోలీసులు బలవంతంగా అడ్డుకుని నేతలను ఠాణాలకు తరలించారు. బీఆర్ఎస్ ఆందోళనలకు కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు, రైతులు, అన్ని వర్గాలు ప్రజలు మద్దతు తెలిపారు. ప్రభుత్వం కక్షపూరితంగానే బీఆర్ఎస్ నేతలను వేధిస్తున్నదని సబ్బండవర్గాలు ఖండించారు. సిట్ విచారణ నిమిత్తం హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంటికి హాజరు కావడానికి ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు కేసీఆర్ బయలుదేరారు. కేసీఆర్ కాన్వాయ్‌కు ఊరూరా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పూలుచల్లి, మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు.

– సిద్దిపేట, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి)


చిన్నకోడూరు మండలం చంద్రాపూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


మిరుదొడ్డిలో బీఆర్ఎస్ ధర్నాను భగ్నం చేస్తున్న పోలీసులు


చేర్యాల మండలం వేచరేణిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


దుబ్బాక మండలం హబ్సీపూర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


మిరుదొడ్డి: అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


హుస్నాబాద్ పరిధిలోని పోతారం(ఎస్)లో జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


గజ్వేల్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ

సంగారెడ్డి

I | హైదరాబాద్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | SANGAREDDY



చిలిపిచెడ్: మండల కేంద్రమైన చిలిపిచెడ్ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు యత్నిస్తుండగా అడ్డుకుంటున్న పోలీసులు



మెదక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



నర్సాపూర్: నర్సాపూర్‌లో నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు





ఆగ్రహజ్వాల

మెతుకుసీమలో మిన్నంటిన బీఆర్ఎస్ నిరసనలు

- ఊరూరా సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం
- మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో భారీ బైక్‌ర్యాలీలు
- రహదారులపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన నేతలు
- సీఎం రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- పలుచోట్ల పోలీసుల అత్యుత్సాహం
- ఆందోళనలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు బలవంతంగా ఠాణాకు తరలింపు
- ప్రభుత్వ దమనకాండను ఖండించిన సబ్బండవర్గాలు

ఫోన్‌ట్యాపింగ్ విచారణ పేరిట తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు గురిచేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. ఊరూరా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. నల్లజెండాలతో నిరసన తెలిపారు. రోడ్లపై బైఠాయించారు. బైక్‌ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినదించారు. ప్రభుత్వ దమనకాండను ఖండించారు.శాంతియుత మార్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల పోలీసులు అత్యుత్సాహం చూపి బీఆర్ఎస్ ఆందోళనలను అడ్డుకోవడానికి యత్నించారు. బీఆర్ఎస్ ఆందోళలను పోలీసులు బలవంతంగా అడ్డుకుని నేతలను ఠాణాలకు తరలించారు. బీఆర్ఎస్ ఆందోళనలకు కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు, రైతులు, అన్ని వర్గాలు ప్రజలు మద్దతు తెలిపారు. ప్రభుత్వం కక్షపూరితంగానే బీఆర్ఎస్ నేతలను వేధిస్తున్నదని సబ్బండవర్గాలు ఖండించారు. సిట్ విచారణ నిమిత్తం హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంటికి హాజరు కావడానికి ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు కేసీఆర్ బయలుదేరారు. కేసీఆర్ కాన్వాయ్‌కు ఊరూరా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పూలుచల్లి, మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు.

– నమస్తే తెలంగాణ, సంగారెడ్డి, మెదక్ నెట్‌వర్క్, (ఫిబ్రవరి 1)



అందోల్: అందోల్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నాయకులు



ఝరాసంగం: ఝరాసంగంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి: సంగారెడ్డిలో బైఠాయించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నాయకులు



చేగుంట: నార్సింగిలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, శివకుమార్, నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి జిల్లా ఆర్‌సీ పురంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



న్యాల్‌కల్: న్యాల్‌కల్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి జిల్లా రేగోడ్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు



మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



అల్లాదుర్గం: అల్లాదుర్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావాపూర్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



రామాయంపేట: రామాయంపేటలో ర్యాలీగా వస్తున్న సుప్రభాత్‌రావు, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు



సంగారెడ్డి జిల్లా బొల్లారంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్ జిల్లా చేగుంటలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్ పట్టణంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నమస్తే తెలంగాణ

వరంగల్

డైనమిక్ ఎడిషన్-I

వరంగల్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026



జనగామ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు



హనుమకొండలో పార్టీ నేతలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం



భూపాలపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి






మహబూబాబాద్‌లో సీఎం దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహిస్తున్న మాజీ మంత్రి సత్యవతి, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ శ్రేణులు



టేకుమట్లలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





పరకాల : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి

కేసీఆర్‌కు సిట్ నోటీసులపై..

గర్జించిన ఓరుగల్లు



గోవిందరావుపేట : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆందోళనలు

- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మలకు శవయాత్ర.. దహనం
- ప్రధాన రహదారులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన
- అడ్డుకొని అరెస్ట్ చేసిన పోలీసులు
- కేసీఆర్‌ను టచ్ చేస్తే అగ్ని గుండమేనని హెచ్చరించిన నేతలు

ఉద్యమ నేత.. తెలంగాణ సాధకుడు.. తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సిట్ నోటీసులివ్వడంపై ఓరుగల్లు గర్జించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం పార్టీ శ్రేణులు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగాయి. నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ బైక్ ర్యాలీలు, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మలతో శవయాత్రలు నిర్వహించాయి. ప్రధాన రహదారులపై ధర్నాకు దిగడంతో పాటు సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశాయి. కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను కాంగ్రెస్ సర్కార్ కక్షపూరితంగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని నేతలు మండిపడ్డారు. కేసీఆర్‌ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమవుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం దిష్టిబొమ్మల దహనాన్ని అడ్డుకున్న పోలీసులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. హనుమకొండలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మహబూబాబాద్‌లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జనగామలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్‌లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగాయి.



వెంకటాపురం (నూ) : ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న నేతలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం చిత్రపటాన్ని దహనం చేస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



ఏటూరునాగారం : బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు



ఖానాపురం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ధర్నాను అడ్డుకుంటున్న పోలీసులు



పెద్దవంగర : వలిగొండ- తొర్రూరు రహదారిపై సీఎం దిష్టిబొమ్మ దహనం



దేవరుప్పుల : మండలకేంద్రంలో ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కొడకండ్ల : సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేతలు



బచ్చన్నపేట : లింగంపలిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేతలు



శాయంపేట : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు



గార్ల : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు



కురవి : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు



భీమదేవరపల్లి : ముల్కనూరులో బైఠాయించి నినాదాలు చేస్తున్న నాయకులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
ఆదివారం
SUNDAY 1.2.2026 | నిజామాబాద్ | NIZAMABAD | AFTERNOON EDITION


కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డుపై బైఠాయించిన మాజీ మంత్రి వేముల, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, పార్టీ నేతలు


కామారెడ్డి జిల్లా కేంద్రంలో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, పార్టీ నేతలు

భగ్గుమన్న గులాబీ సేన

కేసీఆర్‌ను వేధిస్తున్న సర్కారుపై నిరసన గళం


ఆర్మూర్‌లో రోడ్డుపై పడుకుని ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

- ఊరూరా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- ధర్నాలు, రాస్తారోకోలతో దద్దరిల్లిన ఉభయ జిల్లాలు
- వద్దురా నాయనా...ఈ కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విచారణల పేరిట వేధిస్తుండడంపై పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ పేరిట నోటీసులు ఇవ్వడం, విచారణకు పిలవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆదివారం ఊరూరా ఆందోళనలు నిర్వహించాయి. ధర్నాలు, రాస్తారోకలతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు దద్దరిల్లాయి. నల్ల జెండాలతో ర్యాలీలు నిర్వహించడంతో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్మూర్‌లో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. పోలీసులు అరెస్టు చేసేందుకు యత్నించగా, జీవన్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. కామారెడ్డిలో ప్రభుత్వ మాజీ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, బాన్సువాడలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నేతృత్వంలో, బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ నిరసన ర్యాలీలు నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్పల్లిలో మాజీ జడ్పీటీసీ జగన్ ఆధ్వర్యంలోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు


ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి బయల్దేరుతున్న కేసీఆర్


మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిలో నిరసన ర్యాలీ



బోధన్‌లో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే షకీల్, బీఆర్ఎస్ నేతలు


నిజామాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు


ధర్పల్లిలో మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో నిరసన


బాన్సువాడలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి, పార్టీ నేతలు


నిజాంసాగర్ మండల కేంద్రంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం


నిజామాబాద్‌లో పోలీసుల దాష్టీకం..


కోటగిరిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రామారెడ్డిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు


వేల్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన ర్యాలీ..


నిజామాబాద్‌లో భారీ నిరసన ర్యాలీలో పాల్గొన్న వేముల, బిగాల, పార్టీ కార్యకర్తలు


ఎర్రవల్లిలో కేసీఆర్ వాహన శ్రేణి

నమస్తే తెలంగాణ
ఖమ్మం
డైనమిక్ ఎడిషన్- 1
ఖమ్మం, ఆదివారం 1 ఫిబ్రవరి 2026

ఖమ్మంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఆందోళన చేస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను అడ్డుకుంటున్న పోలీసులు





పెద్దతండాలో ర్యాలీగా వెళ్తున్న తాతా మధు, కందాల



దమ్మపేటలో రాస్తారోకో చేస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

రేవంత్.. ఖబడ్దార్..

మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీగా బైక్ ర్యాలీలు, రాస్తారోకోలు, సీఎం దిష్టిబొమ్మల దహనాలు
- పలు చోట్ల ఉద్రిక్తతలు.. పోలీసులకు, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య తోపులాటలు..
- ఖమ్మం, వైరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి అజయ్‌కుమార్, ఖమ్మం రూరల్లో తాతా మధు, కందాల
- కొత్తగూడెంలో వద్దిరాజు, వనమా, మణుగూరులో రేగా, ఇల్లెందులో హరిప్రియ, ఆర్‌జేసీ, 'పేట'లో మెచ్చా



కొత్తగూడెంలో ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వనమాను అడ్డుకుంటున్న పోలీసులు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, సీఎం దిష్టిబొమ్మల దహనాలు వంటి కార్యక్రమాలు నిర్వహించాయి. అకారణంగా, అవమానకరంగా కేసీఆర్‌ను విచారణకు పిలవడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భగ్గుమన్నారు. 'తెలంగాణ సాధకుడైన, స్వరాష్ట్ర అభివృద్ధి ప్రదాన అయిన కేసీఆర్‌పై కక్షసాధించాలని చూస్తున్న రేవంత్‌రెడ్డీ.. ఖబడ్దార్..' అంటూ హెచ్చరించారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్‌ను ఉల్లంఘిస్తూ కేసీఆర్‌కు విచారణకు పిలవడాన్ని ఖండిస్తూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్ని మండల, పట్టణ కేంద్రాల్లోనూ, రెండు జిల్లా కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున ఆంధోళనలు నిర్వహించారు. ఖమ్మం, వైరాల్లో రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డులో నిర్వహించిన రాస్తారోకోలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. ఇల్లెందు క్రాస్ రోడ్డు వద్ద అజయ్‌కుమార్‌ను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సమయంలో మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో సమీపంలో ఉన్న వన్‌టౌన్ సీఐ కరుణాకర్ సహా మరో ఇద్దరు బీఆర్ఎస్ కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. సీఐ కరుణాకర్‌ను హుటాహుటిన పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బైక్ ర్యాలీ బైపాస్ రోడ్డు మీదుగా ఇల్లెందు క్రాస్ రోడ్డు వరకు సాగింది. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే, పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీలోని పెద్దతండాలో బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాయి. కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలోనూ బీఆర్ఎస్ నేతలు భారీ నిరసన ర్యాలీని, రాస్తారోకోను చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేశ్ పాల్గొన్నారు. తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లోనూ భారీ ఎత్తున నిసనన ప్రదర్శనలు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మ పేటలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. మధిరలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. రాస్తారోకో చేశారు. ఇల్లెందులో మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేశారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేపట్టారు. మణుగూరులో బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. భద్రాచలంలో బీఆర్ఎస్ నాయకులు మోటార్ సైకిళ్ల ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేశారు

–ఖమ్మం, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)





హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలోకి వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



పెద్దతండాలో నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు



ఇల్లెందులో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, బీఆర్ఎస్ నాయకుడు ఆర్‌జేసీ కృష్ణ



మధిర రూరల్లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



బోనకల్లు మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఖమ్మంలో భారీ బైక్ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, చిత్రంలో మాజీ మంత్రి అజయ్‌కుమార్

నమస్తే తెలంగాణ

మెదక్

I | హైదరాబాద్, ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | MEDAK



చిలిపిచెడ్: మండల కేంద్రమైన చిలిపిచెడ్ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు యత్నిస్తుండగా అడ్డుకుంటున్న పోలీసులు



మెదక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



నర్సాపూర్: నర్సాపూర్‌లో నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు





ఆగ్రహజ్వాల

మెతుకుసీమలో మిన్నంటిన బీఆర్ఎస్ నిరసనలు

- ఊరూరా సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం
- మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో భారీ బైక్‌ర్యాలీలు
- రహదారులపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన నేతలు
- సీఎం రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- పలుచోట్ల పోలీసుల అత్యుత్సాహం
- ఆందోళనలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు బలవంతంగా ఠాణాకు తరలింపు
- ప్రభుత్వ దమనకాండను ఖండించిన సబ్బండవర్గాలు

ఫోన్‌ట్యాపింగ్ విచారణ పేరిట తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు గురిచేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. ఊరూరా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. నల్లజెండాలతో నిరసన తెలిపారు. రోడ్లపై బైఠాయించారు. బైక్‌ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినదించారు. ప్రభుత్వ దమనకాండను ఖండించారు.శాంతియుత మార్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల పోలీసులు అత్యుత్సాహం చూపి బీఆర్ఎస్ ఆందోళనలను అడ్డుకోవడానికి యత్నించారు. బీఆర్ఎస్ ఆందోళలను పోలీసులు బలవంతంగా అడ్డుకుని నేతలను ఠాణాలకు తరలించారు. బీఆర్ఎస్ ఆందోళనలకు కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు, రైతులు, అన్ని వర్గాలు ప్రజలు మద్దతు తెలిపారు. ప్రభుత్వం కక్షపూరితంగానే బీఆర్ఎస్ నేతలను వేధిస్తున్నదని సబ్బండవర్గాలు ఖండించారు. సిట్ విచారణ నిమిత్తం హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంటికి హాజరు కావడానికి ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు కేసీఆర్ బయలుదేరారు. కేసీఆర్ కాన్వాయ్‌కు ఊరూరా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పూలుచల్లి, మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు.

– నమస్తే తెలంగాణ, సంగారెడ్డి, మెదక్ నెట్‌వర్క్, (ఫిబ్రవరి 1)



అందోల్: అందోల్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నాయకులు



ఝరాసంగం: ఝరాసంగంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి: సంగారెడ్డిలో బైఠాయించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నాయకులు



చేగుంట: నార్సింగిలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, శివకుమార్, నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి జిల్లా ఆర్సీ పురంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



న్యాల్‌కల్: న్యాల్‌కల్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సంగారెడ్డి జిల్లా రేగోడ్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు



మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



అల్లాదుర్గం: అల్లాదుర్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావాపూర్‌లో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



రామాయంపేట: రామాయంపేటలో ర్యాలీగా వస్తున్న సుప్రభాత్‌రావు, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు



సంగారెడ్డి జిల్లా బొల్లారంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్ జిల్లా చేగుంటలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మెదక్ పట్టణంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మహబూబ్‌నగర్‌లో ర్యాలీలో నేతలతో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- కేసీఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుభగ్గు
- ఉమ్మడి పాలమూరులో ధర్నాలు
- నల్లబ్యాడ్జీలు, జెండాల ర్యాలీల హోరు
- రోడ్లపై బైఠాయించి నేతల ధర్నాలు
- రేవంత్ దిష్టిబొమ్మ దహనాలు



వనపర్తిలో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి, స్వామిగౌడ్



పోలీసులతో చిట్టెం వాగ్వాదం



పేటలో రాజేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి

మిన్నంటిన నిరసనలు

- పలు చోట్ల నాయకుల అరెస్టులు
- కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట
- సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు
- సీఎంది కోడి దమాక్ అంటూ కోడి తలకాయ ఫొటో ప్రదర్శన
- పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు
- రాజకీయ కక్షనే అంటూ ఆగ్రహం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ భగ్గుమన్నది. ఫోన్ ట్యాపింగ్ అంశంలో మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై కన్నెర్ర చేశారు. ఆదివారం ఉమ్మడి పాలమూరు జిల్లాలో నిరసన హోరు కొనసాగింది. గులాబీ పార్టీ నాయకులు రోడ్లపైకి చేరుకొని ధర్నా చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సర్కారుకు వ్యతిరేకంగా నినదించారు. మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు.

వనపర్తి జిల్లాలో..

వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, బీఆర్‌ఎస్ వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కొనసాగింది. కొత్తకోటలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే పాన్‌గల్, ఆత్మకూరు, అమరచింత, పెద్దమందడి, ఏదుల, చిన్నంబావి, ఏదుల, పెద్దమందడి మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు.

పాలమూరు జిల్లాలో..

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అలాగే జడ్చర్లలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అలాగే భూత్పూరు, మూసాపేట, హన్వాడ, నవాబ్‌పేట, మిడ్జిల్, కౌకుంట్ల, గండీడ్, మహ్మదాబాద్‌తోపాటు పలు చోట్ల నిరసనలు కొసాగాయి.

జోగుళాంబ గద్వాల జిల్లాలో..

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శాట్ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి మోటర్ సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. ఎర్రవల్లి మండలంలో జరిగిన నిరసనలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. అయిజ పట్టణంలో నిరసనలో పాల్గొన్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత వెంకట్రాములు, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నేత కుర్వ పల్లయ్యను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అలంపూర్‌లో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు నిరసనలో పాల్గొని మాట్లాడారు.

నారాయణపేట జిల్లాలో ..

నారాయణపేట జిల్లాలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు, జనగామా మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిది కోడి దమాక్ అంటూ కోడి తలకాయతో కూడిన ఫొటోను దహనం చేశారు. మద్దూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్ల జెండాలతో బైక్ ర్యాలీ చేపట్టారు. మద్దూరులో పట్నం పాల్గొన్నారు. మక్తల్ టై రోడ్డు వద్ద హైవేపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. చిట్టెం రోడ్డుపై పడుకొని నిరసనే తెలిపారు. కార్యకర్తలు, పోలీసు మధ్య తోపులాట చోటు చేసుకున్నది. మరికల్, ధన్వాడ, కృష్ణ మండలాల్లో నిరసనలు మిన్నంటాయి.

నాగర్‌కర్నూల్ జిల్లాలో..

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రలోని ఉయ్యాలవాడ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు శ్రేణులు నల్ల జెండాలు, పార్టీ జెడాలతో ర్యాలీ తీశారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో మర్రి వాగ్వాదం చేశారు. కొల్లాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మోటర్ బైక్ ర్యాలీ చేపట్టి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కొనసాగింది. అచ్చంపేటలో, పెంట్లవెల్లి, బిజినేపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, వంగూరు, చారకొండ, లింగాల, కోడేరులో ధర్నాలు కొసాగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే ప్రభుత్వం నోటీసులు అందిస్తుందని ధ్వజమెత్తారు. మొన్న హరీశ్‌రావు, కేటీఆర్, సంతోష్‌కు నోటీసులు జారీ చేయగా.. ప్రస్తుతం కేసీఆర్‌కు ఇవ్వడం సరికాదన్నారు. ప్రాణాలు ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత నేతకు నోటీసులు ఇస్తే.. తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చినట్లే అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక నోటీసుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతోందని దుయ్యబట్టారు. ఆధారాల్లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలన్నారు.



జడ్చర్లలో ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



ఇటిక్యాల మండలంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి





కొల్లాపూర్‌లో..





మద్దూరులో నిరసనలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం



కృష్ణ మండలం టైరోడ్డు వద్ద నిరసనలో పాల్గొని బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



నారాయణపేటలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



వనపర్తిలో రోడ్డుపై బైఠాయించిన నేతలు



మాజీ ఎమ్మెల్యే మర్రి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



నాగర్‌కర్నూల్‌లో దిష్టిబొమ్మ దహనంలో..



మూసాపేటలో..



జడ్చర్లలో..



బాలానగర్‌లో..

నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్ - నిర్మల్
5 ఆదివారం 1 ఫిబ్రవరి 2026 ADILABAD NIRMAL


ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామంలో మాజీ మంత్రి జోగు రామన్నను అరెస్ట్ చేస్తున్న పోలీసులు


నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని కొండాపూర్‌లో గల బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న మంచిర్యాల బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్కసుమన్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు




నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్


ఆదిలాబాద్ జిల్లాలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బోరజ్ జాతీయ రహదారి 44పై సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం


నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ..

భగ్గుమన్న తెలంగాణ


ఇచ్చోడలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు


మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సర్కారు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో..


కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో రోడ్డుపై బైఠాయింపు..

కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో ఆగ్రహ జ్వాల

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఆందోళనలు
- కాంగ్రెస్ సర్కారు తీరుపై నిరసనల హోరు
- ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలతో దద్దరిల్లిన జిల్లాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ దిష్టిబొమ్మలు దహనం
- మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు
- అడ్డుకున్న కార్యకర్తలు, పరిస్థితి ఉద్రిక్తం

మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్/కుమ్రం భీం ఆసిఫాబాద్/నిర్మల్, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ) : తెలంగాణ భగ్గుమన్నది. ఆందోళనలతో అట్టుడికింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణ జరపడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. పల్లె నుంచి పట్టణం వరకు గులాబీ శ్రేణులు కదంతొక్కాయి. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని చోట్ల రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు చెదరగొట్టడంతో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. మరికొన్ని చోట్ల ర్యాలీలు నిర్వహించారు. నల్లని గుడ్డలు ధరించి అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందించారు.


ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం వాంకిడి లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఆదిలాబాద్ జిల్లాలో..

హైదరాబాద్–నాగ్‌పూర్ జాతీయ రహదారి–44పై మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అరెస్ట్ చేసి ఆదిలాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వాహనంలో రామన్నను తరలిస్తుండగా కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్నది. బోథ్ నియోజకవర్గంలో పెద్దఎత్తున బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. నేరడిగొండ మండలంలోని వాంకిడిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఇంద్రవెల్లి మండలం కేంద్రంలో సిట్ నోటీసు పత్రాలను దహనం చేశారు. నేరడిగొండ మండలం కేంద్రంలో నిర్మల్–ఆదిలాబాద్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు వారిని అడ్డుకొని పక్కకు తొలగించారు. భీంపూర్ మండలం కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నల్లాజెండాలతో నిరసన తెలిపారు. ఇచ్చోడలో రోడ్డుపై బైఠాయించిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని పక్కకు తొలగించారు. బోథ్ మండలం కేంద్రంలో రాస్తారోకో నిర్వహించిన బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.


మంచిర్యాల జిల్లా తాండూర్‌లో..

మంచిర్యాల జిల్లాలో..

మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో మంచిర్యాల బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పాల్గొన్నారు. ఐబీ చౌరస్తా నుంచి వెంకటేశ్వర టాకీస్, అర్చన టెక్స్ చౌరస్తా నుంచి పోలీస్, రైల్వే స్టేషన్ మీదుగా ముకరాం చౌరస్తా నుంచి మంచిర్యాల రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద నుంచి ఐబీ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల నియోజకవర్గ కేంద్రంతో పాటు లక్షెట్టిపేట పాత బస్టాండ్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. చెన్నూర్ రూరల్ మండలంలో కొమ్మెర గ్రామంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తాటి రవీందర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. నెన్నెల మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నం చేయగా.. అక్కడికి వచ్చిన పోలీసులు దిష్టిబొమ్మను లాక్కొని వెళ్లారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నిర్మల్ పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దిలావర్‌పూర్ మండలంలో నిర్మల్–భైంసా రహదారిపై.. నర్సాపూర్(జి) మండల కేంద్రంలో నిర్మల్–భైంసా రహదారిపై.. ముథోల్ మండల కేంద్రంలోని నయాబాదీ చౌరస్తా వద్ద.. కడెం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. భైంసా పట్టణంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సారంగాపూర్, కుంటాల మండలం అర్లి ఎక్స్‌రోడ్డు వద్ద, బాసర మండలం బిద్రెల్లి గ్రామంలో ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఖానాపూర్ మండల కేంద్రంలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.


ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో..

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

జైనూర్ మండల కేంద్రంతో పాటు జెండాగూడలో బీఆర్‌ఎస్ శ్రేణులు సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సిర్పూర్(యు) మండలం రాగాపూర్‌లో పార్టీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిర్పూర్(యు)లోని ప్రధాన రోడ్డుపైకి నాయకులు, కార్యకర్తలు చేరుకొని ఆందోళన చేపట్టారు. కౌటాల మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాగజ్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలపై శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిర్యాణి మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఓటమి భయంతో విచారణ

- మాజీ మంత్రి జోగు రామన్న

కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ ద్వారా నోటీసులు ఇస్తూ విచారణ జరుపుతున్నదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టి మరల్చడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారన్నారు. పనికిరాని కేసుల్లో బీఆర్‌ఎస్ నాయకులను విచారణ పేరిట ప్రభుత్వం వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చెంత వరకు ఆందోళనలు చేపడుతామని సూచించారు.

బ్రిటిష్ పాలనను తలపిస్తున్నది..

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తున్నదని.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధిని ఓర్వలేక సిట్ నోటీసులు జారీ చేసిందని బోథ్ ఎమెల్యే అనిల్ జాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని, రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, పల్లెలు, గూడెల్లో కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం అంటూ ప్రగల్బాలు పలికి 420 హామీలు ఇచ్చారని, అవన్నీ కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలేనని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కాక పేదలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ఇటు ప్రజలు, రైతులను పూర్తిగా మోసం చేశారన్నారు. దీనికి నిదర్శనం గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలే సాక్ష్యం అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగురవేయడం కాయమన్నారు.


ఇంద్రవెల్లి మండలంలో పత్రాలు దహనం


ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ..


మంచిర్యాల జిల్లా దండేపల్లిలో..


నిర్మల్ జిల్లా కడెం మండలంలో..


మంచిర్యాల జిల్లా మందమర్రిలో రాస్తారోకో..



గోదావరిఖనిలో ధర్నా చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యడు, కోరుకంటి చందర్, నాయకుడు కౌశికహరి, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, శ్రేణులు

హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్





పెద్దపల్లిలో బైక్ ర్యాలీగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సిరిసిల్ల పరిధిలోని రగుడులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామగిరి మండలం సెంటినరీకాలనీలో ర్యాలీ తీస్తున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.

భగ్గుమన్న తెలంగాణ

- కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ నిరసనలు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆందోళనలు
- ఊరూరా ర్యాలీలు.. ధర్నాలు, రాస్తారోకోలు
- ప్రభుత్వం, రేవంత్ దిష్టిబొమ్మలు దహనం
- కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు

ఉద్యమనేత కేసీఆర్‌పై కాంగ్రెస్ కుట్రలపై ఆగ్రహజ్వాల



కోరుట్లలో పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

తెలంగాణ భగ్గుమన్నది. ఆందోళనలతో అట్టుడికింది. రాష్ట్ర సాధకుడు తొలి సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలపై బీఆర్ఎస్ దళం కదం తొక్కింది. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఆధారాలు లేని ఫోన్‌ట్యాపింగ్ కేసు వ్యవహారంలో చట్టవిరుద్ధంగా సిట్ విచారణను నిరసిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఊరూరా భారీ ఆందోళనలు చేపట్టింది. రహదారులను దిగ్బంధించింది. నల్ల జెండాలు చేతబూని ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించింది. వివిధ రూపాల్లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు తయారు చేసి శవయాత్రలు నిర్వహిస్తూ, దహనం చేసింది. శాంతియుత నిరసనలు చేపట్టినా పోలీసులు అడ్డుకోవడం, అరెస్టు చేసేందుకు యత్నించడంతో తీవ్రస్థాయిలో ఆక్షేపిస్తూ 'కాంగ్రెస్ సర్కారు డౌన్.. డౌన్'.. 'జై తెలంగాణ, జై కేసీఆర్' అంటూ నినాదాలు చేసింది. తమ అధినేతను అవమానించాలని చూసినా, ఆయన ప్రతిష్టకు భంగం కలిగించాలని చూసినా ఊరుకోమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. - కరీంనగర్ నెట్‌వర్క్, ఫిబ్రవరి 1

డ్రైనేజీలో రేవంత్ దిష్టిబొమ్మ : మల్లాపూర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా, పోలీసులు వచ్చి అడ్డుకున్నారు. దిష్టిబొమ్మను ఆర్పే క్రమంలో సమీపంలోని డ్రైనేజీలో పడేశారు. కానీ, అప్పటికే పూర్తిగా తగులబడిపోయింది. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

రోడ్డుపై పడుకొని : కథలాపూర్ మండలంలో కోరుట్ల-వేములవాడ రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు భారీ ధర్నా చేశారు. కాగా, మాజీ జడ్పీటీసీ, చింతకుంట సర్పంచ్ నాగం భూమయ్య రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు.

నల్లబ్యాడ్జిలతో నిరసన : మల్యాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు ఆందోళన చేశారు. నల్ల బ్యాడ్జిలు ధరించి అంగడి బజార్ దాకా బైక్ ర్యాలీ తీశారు.

కాంగ్రెస్ దౌర్జన్యం : తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యానికి దిగారు. శాంతియుతంగా నిరసనత తెలుపుతుండగా, అడ్డుకొని, దాడి చేశారు. బీఆర్ఎస్ నేత భూమేశ్‌పై కాంగ్రెస్ నేత భరత్ దాడి చేయడంతో చొక్కా చిరిగిపోయింది. గాయాలయ్యాయి.

వినూత్న నిరసన : ఎల్లారెడ్డిపేట మండలంలో వినూత్నంగా నిరసన తెలిపారు. రేవంత్ ఆలోచన తీరు సరిగా లేదంటూ అర్థం వచ్చేలా బొప్పాపూర్‌లో ఆయన దిష్టిబొమ్మకు గొర్రె తలను, రాజన్నపేటలో కోడి తలను పెట్టి దహనం చేశారు.

500 బైకులపై నల్ల జెండాలతో ర్యాలీ : వేములవాడలో నాయకులు భారీ ఆందోళన చేశారు. నల్ల కండువాలు వేసుకొని, నల్ల జెండాలు చేతబూని 500 బైకులతో కోరుట్ల బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌక్, సుభాష్ నగర్ తిప్పాపూర్ బస్టాండ్‌దాకా ర్యాలీ తీశారు.

నిరసనలపై నిఘా : బీఆర్ఎస్ నాయకుల నిరసనలపై పోలీసుశాఖ నిఘా పెట్టింది. వేములవాడలో ర్యాలీకి అనుమతి పొందినా అడుగడుగునా డేగకన్ను వేశారు. స్పెషల్ బ్రాంచ్, సివిల్ విభాగం పోలీసులు వీడియో చిత్రీకరణ చేశారు. అడుగడుగునా ఫొటోలు తీశారు.






చొప్పదండిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు



వేములవాడలో బైక్ ర్యాలీలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



మెట్‌పల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నాయకులు





హుజూరాబాద్‌లో పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



జగిత్యాలలో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్సీ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్



కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో ధర్నా చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు, నాయకులు



జగిత్యాలలో బీఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ



కథలాపూర్‌లో రోడ్డుపై పడుకొని నిరసన తెలుపుతున్న మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య



మానకొండూర్‌లో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్



కథలాపూర్‌లో రేవంత్ ఫొటో దహనం చేస్తున్న నాయకులు

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


ఆదివారం SUNDAY 1.2.2026 | రంగారెడ్డి | RANGAREDDY | AFTERNOON EDITION



జై కేసీఆర్..జైజై కేసీఆర్



జన నేతకు జేజేలు



బీఆర్ఎస్ అధినేతకు దట్టికట్టి..

గులాబీ గర్జన

ఎర్రవల్లి నుంచి భారీ కాన్వాయ్‌తో నందినగర్‌కు బయలుదేరిన కేసీఆర్



- ఎర్రవల్లి నివాసం, గౌరారం వద్ద కేసీఆర్‌కు దిష్టితీసిన గ్రామస్తులు
- రాజీవ్ రహదారి వెంట కేసీఆర్‌కు అడుగడుగునా జననీరాజనం
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలిన గులాబీబాస్
- జై కేసీఆర్..జై తెలంగాణ అంటూ నినాదాలు
- మద్దతు తెలిపిన సబ్బండవర్గాలు

సిద్దిపేట, ఫిబ్రవరి 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సిట్ విచారణకు హాజరు అయ్యేందుకు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి ఆదివారం ఉదయం 11.25 గంటలకు భారీ కాన్వాయ్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి బయలుదేరారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయక్షేత్రానికి తరలివచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జై కేసీఆర్.. తెలంగాణ నినాదాలు మిన్నంటాయి. పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ కేసీఆర్ చేతికి దట్టీ కట్టారు. దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్తులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీపూలు చల్లి స్వాగతం పలికారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ కేసీఆర్ కాన్వాయ్ ముందుకు కదిలింది. కేసీఆర్ కాన్వాయ్ వెంట బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పాములపర్తి, గౌరారం, ములుగు, వంటిమామిడి మీదుగా కేసీఆర్ కాన్వాయ్ రాజీవ్ రహదారి వెంట బయలుదేరగా, గ్రామగ్రామానా ప్రజలు పూల వర్షం కురిపించారు. రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున సబ్బండ వర్గాల ప్రజలు వేచి ఉండి కేసీఆర్‌కు మద్దతు తెలియజేశారు. గౌరారం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు గుమ్మడికాయతో దిష్టితీసి, గులాబీ పూలుచల్లి స్వాగతం పలికారు. కేసీఆర్ కాన్వాయ్ వెళ్లిన తర్వాత గౌరారం, ములుగు, వంటిమామిడి వద్ద రాజీవ్ రహదారిపై పార్టీ శ్రేణులు బైఠాయించి రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



అడుగడుగునా నీరాజనం



అదిగో కేసీఆర్ సార్ వస్తుండ్రు..



జనం గుండెల నిండా..



మీ వెంటే మేమున్నాం..



ఆగ్రహ జ్వాలలు



ఉప్పొంగిన అభిమానం..



నియంతృత్వంపై బిగిసిన పిడికిళ్లు

నమస్తే తెలంగాణ
నల్లగొండ
నల్లగొండ, ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | NALGONDA


నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


భువనగిరిలో సీయం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసులు


భువనగిరిలో కేసీఆర్‌ను సిట్ విచారించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు


నల్లగొండలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ


నల్లగొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

ఆగ్రహజ్వాల

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిన్నంటిన బీఆర్ఎస్ నిరసనలు

- జాతిపిత కేసీఆర్ కోసం రోడ్లెక్కిన అభిమానం
- పల్లె నుంచి పట్నం వరకు కదం తొక్కిన జనం
- గ్రామాల్లో ఎక్కడికక్కడ ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం
- పట్నాల్లో నల్లజెండాలతో బైక్ ర్యాలీలు, రాస్తారోకోలు
- కేసీఆర్ జోలికొస్తే కబడ్దార్ అంటూ నేతల హెచ్చరికలు
- బీఆర్ఎస్ ఆందోళనలపై పోలీసుల అత్యుత్సాహం
- పలుచోట్ల నేతల అరెస్టులు, దిష్టిబొమ్మల దహనాన్ని అడ్డుకునేందుకు యత్నం
- పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన పార్టీ ముఖ్య నేతలు

నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి1 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సాధకుడు, స్వరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దేశానికే దిక్సూచిగా పాలన అందించిన అభిమాన నేత, తెలంగాణ జాతిపితగా భావించే కేసీఆర్‌కు అక్రమ పద్ధతుల్లో నోటీసులిచ్చి విచారణకు పిలవడంపై యావత్ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానులు, సానుభూతిపరులతోపాటు సామాన్యజనం సైతం భగ్గుమంటున్నారు. సూర్యుడిలాంటి కేసీఆర్‌కు మరకలు అంటించాలని చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ విఫల ప్రయత్నాలపై తిరగబడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో కేసీఆర్‌ను సిట్ బృందం విచారించనున్న నేపథ్యంలో తెల్లవారుజాము నుంచే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు చలిని కాలదన్నుతూ రాజకీయ అగ్గిని రాజేసారు. పల్లెపల్లెన ఎక్కడా చేసినా సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఆయన ప్రభుత్వ దిష్టిబొమ్మలను పట్టుకుని రోడ్లపైకి వచ్చారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలోని ఉదయం 9 గంటల వరకే పార్టీ శ్రేణులంతా రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. కొన్నిచోట్ల సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మలకు శవయాత్రలు చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచంద్రనాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లీ విగ్రహం వద్ద బైఠాయించి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిర్మలగిరిలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కదం తొక్కారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సెంటర్‌లో ధర్నాకు దిగారు. కోదాడలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో వందలాది మంది విజయవాడ-హైదరాబాద్ హైవేకి బైక్ ర్యాలీతో చేరుకున్నారు. నల్లజెండాలతో హుజూర్‌నగర్ రోడ్డు చౌరస్తాలో ఆందోళనకు దిగారు. నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో వందలాది మంది పార్టీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. చిట్యాలలోనూ చిరుమర్తి లింగయ్య పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీతో హైవేపై ఆందోళనకు దిగడంతో వాహనాలు నిలిచిపోయాయి. దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్, పార్టీ రాష్ట్ర నేత పాల్వాయి స్రవంతి నాయకత్వంలో పార్టీ శ్రేణులు నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసనకు దిగారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు విఫల యత్నం చేశారు. ముందే ఇంటి వద్ద అరెస్టుకు ప్రయత్నించగా శాంతియుతంగా ర్యాలీ చేస్తామంటే వదిలేసారు. భువనగిరిలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించారు. మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, హాలియాలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, చౌటుప్పల్‌లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైవేపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలేరు మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఉమ్మడి మెదక్ జిల్లా (ఫిబ్రవరి1)


మాల్, ఫిబ్రవరి 1: చింతపల్లి, మాల్‌లో బీఆర్ఎస్ నాయకుడు మల్లోజు జగన్ చారి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి సాగర్-హైదరాబాద్ రోడ్డులో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


త్రిపురారం, ఫిబ్రవరి 1: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను సిట్ విచారణ చేయడాన్ని నిరసిస్తూ త్రిపురారం మండలంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించిన ప్రధాన కూడలిలో దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 1: ఉల్సాయిపాలెంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వేములపల్లి : ఆమనగల్లులో రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు


మేళ్లచెర్వు: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై మేళ్లచెర్వు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు


పెన్‌పహాడ్ మండలంలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఆత్మకూర్.ఎస్ మండలం నెమ్మికల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


సూర్యాపేట జిల్లా కేంద్రంలో 45వ వార్డు నుంచి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు


మోత్కూరు మండలం పనకబండలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


కట్టంగూర్‌లో నిరన ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు


తాజ్‌పూర్‌లో రోడ్డుపై బైఠాయించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్


తుక్కాపురంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను తగులబెట్టి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చండూరు మండలం నేర్మటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కట్టంగూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 1.2.2026 | మెదక్ | MEDAK | EVENING EDITION



ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన శేరి సుభాశ్‌రెడ్డి, వంటేరి యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, జహంగీర్ తదితరులు



సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో విచారణకు వెళ్తున్న కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

హోరెత్తిన మెతుకుసీమ

జైకేసీఆర్.. జైతెలంగాణ నినాదాలతో మెతుకుసీమ ఆదివారం హోరెత్తింది. సిట్ విచారణకు బయలుదేరిన గులాబీబాస్ కేసీఆర్‌కు మద్దతుగా నిలబడింది. కేసీఆర్‌కు టార్గెట్ చేసి ఫోన్‌ట్యాపింగ్ పేరిట కక్షసాధింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కారు దమననీతిని బీఆర్‌ఎస్ శ్రేణులు ఎండగట్టారు. ఆదివారం ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఊరూవాడా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. నల్లజెండాలతో గులాబీ దండు నిరసన తెలిపింది. రోడ్లపై బైఠాయించి తమ నిరసన తెలియజేశారు. బైక్ ర్యాలీలు నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని బీఆర్‌ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఉమ్మడి మెదక్ జిల్లా (ఫిబ్రవరి 1)



మెదక్ జిల్లా కౌడిపల్లిలో రోడ్డుపై బైఠాయించిన బీఆర్‌ఎస్ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు



సిద్దిపేట రూరల్ మండలం మాచాపూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



సంగారెడ్డి జిల్లా జిన్నారంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



సిద్దిపేట జిల్లా నారాయణరావు పేట మండల మల్యాలలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల భారీ బైక్ ర్యాలీ



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



మెదక్ జిల్లా వెల్దుర్తిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

